RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు
సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 155 గురువారం, ఏప్రిల్ 03 2025, పేజీలు - 4 వెల : 2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

# మాపై ఆధిపత్యం వద్దు..
## గల్లీలోకి రావాల్సిందే..
### ప్రధానిపై రేవంత్ కామెంట్స్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన నిరయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పారన్నారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు నియమించామని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసిం దన్నారు. ఇందిరా గాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇల్లు కట్టి ంచారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరా గాంధీ ఇచ్చారన్నా రు.రాహుల్ మాట ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ల తీర్మానం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి 4 అని.. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిరయం తీసుకుందన్నారు. జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు.

## ప్రజలకు రేవంత్ సర్కార్
# గుడ్ న్యూస్



**హైదరాబాద్,ఏప్రిల్ 02:** తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును ఈ మాసాంతానికి అంటే.. ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచుతూ ప్రభుత్వం బుధవారం నిరయం తీసుకుంది. అసలు అయితే ఈ గడువు మార్చి 31వ తేదీతో పూర్తయింది. కానీ ఈ గడువును పెంచుతూ పురపాలక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇక ఏప్రిల్ 30వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్‌కు 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.మరోవైపు ఈ ఎల్ఆర్ఎస్ ప్రక్రియ ద్వారా ఇప్పటికే లే అవుట్లను క్రమబద్ధీకరణ చేసింది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా రూ. 1000 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు సమాచారం. అలాగే ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీల పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 15.27 లక్షలు వచ్చాయి. వాటిలో 15,894 దరఖాస్తులను ప్రభుత్వాధికారులు తిరస్కరించారు.

## తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం తీపికబురు..
# మరో విమానాశ్రయం



**ఆదిలాబాద్ :**తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తీపికబురు ప్రకటించినది. రాష్ట్రంలో కొత్తగా మరో విమానాశ్రయానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది ఎన్డీయే సర్కారు. ఇప్పటికే మామునూరు విమానాశ్రయానికి కేంద్రం ఆమోదం తెలుపగా.. ఇప్పుడు ఆదిలాబాద్ లో విమానాశ్రయం ఏర్పాటుకు అనుమతి ఇచ్చిందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అవిశ్రాంత కృషికి ఇదే నిదర్శనమని మంత్రి వ్యాఖ్యానించారు.ఆదిలాబాద్ జిల్లా ప్రజలతో పాటు తెలంగాణ ప్రజలందరికీ ఇది శుభవార్త అని మంత్రి పేర్కొన్నారు. ఇంతకుముందు మామునూరు విమానాశ్రయానికి అనుమతులు సాధించిన తెలంగాణ ప్రభుత్వం.. ఇప్పుడు ఆదిలాబాద్ విమానాశ్రయానికి కూడా అనుమతులు సాధించడం పట్ల హర్షం గొప్ప విషయం అన్నారు. ఆరు నెలల వ్యవధిలోనే రెండు విమానాశ్రయాలకు అనుమతులు రావడం పట్ల కోమటిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ విమానాశ్రయాన్ని పౌర విమానాలు, ఎయిర్ ఫోర్స్ విమానాల రాకపోకలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని వాయుసేన సూచించిందన్నారు. అవసరమైన భూమిని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించాలని అధికారులు లేఖలో సూచించారని స్పష్టం చేశారు.

## కొత్త మంత్రుల లిస్టుపై
# రాహుల్ అభ్యంతరం



**న్యూఢిల్లీ :**తెలంగాణ మంత్రివర్గ విస్తరణ వేళ అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నెల 3వ తేదీన మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అందరూ భావించారు. లిస్టు ఫైనల్ అయినట్లు పార్టీ ముఖ్య నేతల్లో చర్చ జరిగింది. నలుగురు పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. అయితే, ఢిల్లీ కేంద్రంగా చివరి నిమిషంలో కొత్త ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. మంత్రుల లిస్టులో పార్టీ అగ్ర నేత రాహుల్ ట్విస్ట్ ఇచ్చారు. కొందరి పేర్ల పైన అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. దీంతో, పార్టీ నేతలు కొత్త జాబితా పైన కసరత్తు చేస్తున్నారు. మరో ఇద్దరు పేర్లు తెర మీదకు వస్తున్నాయి.కీలక పరిణామా లుతెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు అంతా సిద్దమైన వేళ కీలక పరిణామాలు చోటు చేసుకొంటున్నాయి. ఈ నెల 3వ తేదీన విస్తరణ ఉంటుందని అందరూ భావించారు. గత నెలలో ఢిల్లీలో జరిగని సమావేశంలో ప్రస్తుత కేబినెట్ లో ఆరు స్థానాలు ఖాళీగా ఉండగా.. నలుగురికి తొలుత అవకాశం ఇవ్వాలని నిర యించారు. సామాజిక - ప్రాంతీయ సమీకరణాల ఆధారంగా వీరి ఎంపిక కసరత్తు నిర్వహించారు.

తాజాగా ఉగాది నాడు గవర్నర్ తో సీఎం రేవంత్ సమావేశ సమయంలో నూ మంత్రివర్గ విస్తరణ గురించి వెల్లడించినట్లు తెలిసింది. అయితే, ఇప్పుడు విస్తరణ వేళ ఢిల్లీ కేంద్రంగా అనూహ్య పరిణామాలు తెర మీదకు వస్తున్నాయి.



## మల్లన్న సన్నిధిలో తెలంగాణ మంత్రి పొంగులేటి

**నంద్యాల :** నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలోని భ్రమరాంబక మల్లికార్జున స్వామి అమ్మవారిలను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దంపతులు బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి అమ్మవార్ల దర్శనార్థమై ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న మంత్రి దంపతులకు కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు అర్చక వేదపండితులు ఆలయ సంప్రదాయంలో భాగంగా స్వాగతం పలికారు. అనంతరం మల్లికార్జునస్వామి వారికి విశేష రుద్రాభిషేకం, శ్రీ భ్రమరాంబదేవికి విశేష కుంకుమార్చనతో పాటు విశేష పూజలు నిర్వహించారు.

# అలిపిరిలో భక్తుల కోసం బేస్‌క్యాంప్
## టీటీడీ ఇక వాట్సాప్ సేవలు..




**అమరావతి:**ముఖ్యమంత్రి చంద్రబాబు టీటీడీకి కీలక ఆదేశాలు ఇచ్చారు. తిరుమలలో భక్తులకు దర్శనం.. వసతి తో పాటుగా సేవల విషయంలో మెరుగైన నిరయాలు ఉండాలని నిర్దేశించారు. ప్రధానంగా వృద్ధులు ..దివ్యాంగుల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. శ్రీవారి ప్రసాదం విషయంలో ఎలాంటి ఫిర్యాదులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకో వాలని సీఎం నిర్దేశించారు. సాంకేతికతను వినియోగించి.. భక్తులకు సేవలను మరింత పకడ్బందీగా అందించే లా చర్యలు తీసుకోవాలని సూచించిన చంద్రబాబు.. అమరావతిలో శ్రీవారి ఆలయ నిర్మాణం గురించి కీలక నిరయం తీసుకున్నారు.టీటీడీపై సమీక్షతిరుమల తిరుపతి దేవస్థానంపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. భక్తుల సౌకర్యాలు మెరుగు పరిచేందుకు గత 9 నెలల కాలంలో తీసుకున్న చర్యలపై టీటీడీ ప్రజెంటేషన్ ఇచ్చింది. పెరుగుతున్న భక్తుల రద్దీ నేపథ్యంలో భవిష్యత్తులో చేపట్టే చర్యలపై సీఎం సమీక్షించారు. టీటీడీ దర్శనాలు, వసతితోపాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా చర్చించారు. బ్రహ్మోత్సవాలు, రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సమయాలతో పాటు, సాధారణ రోజుల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వారి అభిప్రాయాలపై సమీక్ష చేపట్టారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదంలో తీసుకువచ్చిన మార్పులపై అధికారుల నివేదిక ఇచ్చారు.గ్యాలరీల్లో సౌకర్యాల పెంపు, మరింత మంది భక్తులకు అవకాశం కల్పించేలా మాఢవీధులలో ఏర్పాట్లను అధికారులు వివరించారు. అలిపిరిలో భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం, శ్రీ పద్మావతీ అమ్మవారి దేవాలయం అభివృద్ధి ప్రణాళిక, అమరావతిలోని శ్రీవారి దేవాలయం అభివృద్ధి పనులు వంటి అంశాలపై సమీక్షలో చర్చించారు. తిరుమల ప్రతిష్ట పెంచడం, తిరుమల క్షేత్రాన్ని భక్తులకు మరింత దగ్గర చేయడం, సులభమైన, సౌకర్యవంతమైన సేవలకు సంబంధించిన వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు.

## మేం హరితహారం చేస్తే రేవంత్
# హరిత సంహారం చేస్తున్నారు
### మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి




**హైదరబాద్:**హైదరబాద్ తమ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం చేస్తే, ఇప్పటి సిఎం రేవంత్ రెడ్డి హరిత సంహారం చేస్తున్నారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీరుతో ఆ ప్రాంగణంలోని జంతువులు చిత్రహి ంసలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు న్యాయం కోసం పోరాటం చేస్తున్నారని అన్నారు.తెలంగాణ భవన్‌లో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ, బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే అధికారులతో మాట్లాడి పోలీసులను అడ్డుకోవచ్చని స్పష్టం చేశారు. ఈ భూముల వ్యవహారంపై బీజేపీ, కాంగ్రెస్ కలిసి నాటకమాడుతున్నాయని ఆరోపించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు చిత్తశుద్ధి ఉంటే హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలోకి పోలీసులు రాకుండా అడ్డుకోవచ్చని వ్యాఖ్యానించారు. డ్రోన్ కెమెరాలతో జేసీబీ వీడియోలు తీసిన ఐదుగురు విద్యార్థులను అరెస్టు చేశారని ఆయన మండిపడ్డారు.

## ఎస్ఆర్ఎస్ గడువు
# పొడిగించిన ప్రభుత్వం



**హైదరాబాద్:** లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం(ఎస్ఆర్ఎస్) రాయితీ గడువును తెలం గాణ ప్రభుత్వం పొడిగి ంచింది. ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. గత నాలుగేళ్లుగా పెండిం గులో ఉన్న ప్లాట్లకు రిజి స్టేషన్ చేసుకునే వీలును ప్రభు త్వం కల్పించిన విషయం తెలిసిందే. ఎల్ఆర్ఎస్ ఫీజును 25% రాయితీతో చెల్లించేందుకు మార్చి 31 వరకు గడువు ఇచ్చింది.

తాజాగా ఆ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగిస్తూ నిరయం తీసుకుంది. రాయితీపై ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించినప్పటికీ ఆశించిన మేర రిజిస్ట్రేషన్లు జరగలేదు. ప్రజల నుంచి ప్రభుత్వం అనుకున్నంతమేర స్పందన రాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పొడిగింపు ఈ నిర?యం తీసుకుంది.

# బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ సమావేశం





**సిద్దిపేట జిల్లా:** బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు బుధవారం ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ ఉమ్మడి మెదక్ సంగారెడ్డి సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ నేతల సమావేశం అయ్యారు. కేటీఆర్ హరీష్ రావు పాటు సమావేశానికి ఉమ్మడి మెదక్ జిల్లా కీలక నేతలు హాజరయ్యారు. ఈ నెల 27న వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ ఆదేశించారు. ఇప్పటి నుంచే నియోజకవర్గాల వారిగా సన్నాహక సమావేశం పెట్టుకోవాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఒక్కో నియోజకవర్గం నుంచి లక్ష మందికి తగ్గకుండా లక్షలాది మందితో సభ నిర్వహించేలా ప్లాన్ ఉండాలన్నారు. ఆ దిశగా ఫామ్ హౌస్‌కు చేరుకుంటున్న బీఆర్ఎస్ మాజీ తాజా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ లు.ముఖ్య నేతలకు కేసీఆర్ సూచనలు చేస్తున్నారు.కాగా ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో నిన్న(మంగళవారం) కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో జరుగనున్న బీఆర్ఎస్ ఆవిరావే సభ ఏర్పాట్లపై చర్చించారు. బహిరంగ సభ ఏర్పాట్లపై వరంగల్ జిల్లా నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తవుతున్న సందరరేగా పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ నాయకులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సభా ఏర్పాట్లు, నిర్వహణ, జన సమీకరణ వంటి అంశాలపై కేసీఆర్ నేతలకు దిశా నిర్దేశం చేశారు.తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చేలా బీఆర్ఎస్ సిల్వర్‌జూబ్లీ సభ ఉండాలని కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. కేసీఆర్ ఆదేశాల మేరకు వరంగల్ సభను విజయవంతం చేస్తామని నేతలు హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో అనేక సభలను నిర్వహించిన ఘనత వరంగల్‌కు ఉందని.. నాటి ఉద్యమ స్ఫూర్తితో మరోసారి పని చేస్తామని చెప్పారు.

అభివృద్ధిలో హైదరాబాద్‌తో పోటీపడేలా వరంగల్‌ను తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దేనని కొనియాడారు.బీఆర్ఎస్ సిల్వర్‌జూబ్లీ సభ కోసం ప్రజలు ఆతృతతో ఎదురుచూస్తున్నారని కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. బీఆర్ఎస్ సభకు సంబంధించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

## ఢిల్లీ అంబేద్కర్ ఆడిటోరియంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి

**ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఈగ రాజు ముదిరాజ్**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి వర్ధంతి సందర్భంగా డిల్లీ అంబేద్కర్ ఆడిటోరియంలో తన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, ఫిర్జాది గూడ అధ్యక్షులు తుంగతుర్తి రవి, గుండ్ల పోచంపల్లి అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, ఘట్కేసర్ అధ్యక్షులు ముత్యాలు యాదవ్, ఈగ శ్వేతరాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం

**కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని నారాయణ**



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 02 ఏప్రిల్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రేషన్ షాపులలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని నారాయణ ఆధ్వర్యంలో గ్రామంలోని రేషన్ షాపులో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బత్తిని నారాయణ మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ వల్ల నిరుపేద కుటుంబాలు లబ్ధి పొందుతారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నమాట నిలబెట్టుకుంటుంది అన్నారు. పేదల ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపీపీ దొంతి మల్లయ్య, మాజీ ఏఎంసి డైరెక్టర్ బత్తిని మల్లయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూస రవీందర్, కముటం కనుకయ్య,నార్ల శ్రీనివాస్,గడ్డమీది వీరేశం, చిక్కుడు వెంకటేష్,కముటం నారాయణ,డీలర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల జడ్పీహెచ్ఎస్ పెద్దమ్మగడ్డ పూర్వ విద్యార్థులు వస్తువులు బహుకరణ



**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ,చేర్యాల, జనగామ నియోజకవర్గం:** చేర్యాల జడ్పీహెచ్ఎస్ పెద్దమ్మగడ్డ స్కూల్ ఎస్ఎస్సి 1991– 1992 పూర్వ విద్యార్థుల తరపున ఒక "అహుజా మైక్ సెట్ మరియు ఉదయం "ప్రార్థన కోసం డ్రమ్స్ గజ్జలు "ఇవ్వడం జరిగింది. ఇప్పుడు చదువుకుంటున్న విద్యార్థులను ఉద్దేశించి 1992 SSC పూర్వ విద్యార్థులు భవిష్యత్తులో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థులు అందరూ కూడా తమకు తోచినంత పేద విద్యార్థులు చదువుకునేటువంటి ఉన్నత పాఠశాలలకు మరియు ప్రాథమిక పాఠశాలలకు ఇతోటికంగా సహకరించడం వల్ల విద్యార్థులకు సర్వతో ముఖాభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తాటికొండ పంచాక్షరి, వంగర వేణుగోపాల్, వీరబత్తిని రమేష్, బురగో తిరుపతి గౌడ్,ఇప్పకాయల భాస్కర్, కాసుల రవి, కొంగరి శ్రీధర్, పుట్టరాజు, దొంతి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం





**మన ప్రజాప్రతినిధి//మద్దూరు ఏప్రిల్ 02:** మద్దూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని మరియు మండల పరిధిలోని మద్దూరు, ఖాజీపురం, దొరెపల్లి, వంటి గ్రామాల్లో పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సన్నబియ్యం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖ అధికారులు. ఈ సందర్భంగా డీఎస్ఓ సైదులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రత్యేకంగా ఈ సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ద్వారా అందించిన సన్నబియ్యాన్ని తీసుకొని వెళ్లి తినాలని లేనియెడల లబ్ధిదారులు ఎవరికైనా అమ్మిన రేషన్ కార్డులు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ముద్ది భీమప్ప, పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజువు, మల్లికార్జున్, దొరెపల్లి రామకృష్ణ చారి,తహశీల్దార్ మహేష్ గౌడ్,ఎంపీడీఓ నరసింహారెడ్డి,ఎంపీఓ రామన్న, సివిల్ సప్లై డిటి ఆనంద్,డీలర్లు తాఖిబాబా, సంజీవరెడ్డి, వెంకటయ్య, ఆయా శాఖ అధికారులు మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి....





**ఘనంగా నివాళులు అర్పించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్**

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జిల్లా:** దేశ రాజధాని డిల్లీలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన చిత్రపటానికి టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ కుమార్ ,మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ,కొండ సురేఖ ,విప్ బీర్ల అయిలయ్య ,టీపీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సామాన్యుడు తలుచుకుంటే రాజ్యాధికారం చేపట్టగలడనే విశ్వాసాన్ని మూడున్నర శతాబ్దాల పూర్వమే నిరూపించిన సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గుర్తుచేసారు. ప్రస్తుతం దేశంలో ఏలుబడిలో ఉన్న మతోన్మాద ప్యాసిస్టులను వ్యతిరేకించకపోతే దేశ భవిష్యత్తు ప్రశ్నా ర్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకని సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్పూర్తిని ఆయన ఆశయాలను తీసుకొని, బహుజనులందరినీ ఐక్యం చేసి,దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నయవంచక పాలకులను తరిమికొట్టాల్సిన బాధ్యత కూడా మనందరి మీద ఉందని పిలుపునిచ్చారు.

# నిబంధనలు అతిక్రమించే వాహనదారులపై కేసులు తప్పవు

**ఈ.శివకుమార్ యాదవ్ ఎస్ఐ పెద్దమందడి**
**మద్యం మత్తులో వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం.**
**రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే జరిమానా.**



**వనపర్తి జిల్లా2 మన ప్రజాప్రతినిధి:** నిబంధనలు అతిక్రమించే వాహనదారులపై కేసులు తప్పవని పెద్దమందడి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఈ.శివకుమార్ యాదవ్ అన్నారు. బుధవారం రోజు తిరిగి ఎస్సైగా పదవి భాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఎస్సై మాట్లాడుతూ, ఇదివరకు నేను ఇదే పెద్దమందడి పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వహించాను కాబట్టి,, ఈ మండల పరిధిలో నాకు పూర్తి అవగాహన ఉందని, శాంతిభద్రతలకు, పూర్తిగా సహకరించాలని మండల ప్రజలను కోరారు. వాహనాల తనిఖీల సమయంలో పోలీస్ సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సంబంధించిన భద్రత సామాగ్రి, ఇండికేట్ రేడియం బెల్ట్, ట్రాఫిక్ లాఠి, రేడియం స్టిక్కరింగ్ రోల్స్,డ్రంకన్ డ్రైవ్ తనిఖీ చేసే బ్రీత్ అనలైజర్, పరికరం మొదలగు సామాగ్రిని తనిఖీ చేశారు. వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలు, సమస్యలు చెప్పుకోవడానికి పోలీసు స్టేషన్కు వచ్చేవారితో మర్యాదగా వ్యవహరించాలని,వారి ఫిర్యాదులపై సానుకూలంగా స్పందించాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో ప్రజలకు సమస్యలు ఉంటే నేరుగా తనను సంప్రదించవచ్చని అన్నారు. వాహనదారులకు హెచ్చరికలు మద్యం మత్తులో వాహనాలు నడిపితే, అలాంటి వారిని గుర్తించి, పరీక్షించి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేసి, చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రమాదాల నివారణకు పోలీస్ సిబ్బంది, ప్రణాళిక ప్రకారం తనిఖీ లు నిర్వహిస్తామని, తనిఖీల సమయంలో వాహనదారులు పోలీసు వారికి సహకరించాలని,నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు విధిస్తామని అన్నారు. పోలీస్ జరిమానాలను విధించి, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే ఉద్దేశం కాదని, కేవలం నిబంధనలు అమలుచేసి రోడ్డు ప్రమాదాలు నివారించడం కోసమే అని ఎస్ఐ పేర్కొన్నారు. వాహనదారులు మీరు నడుపుతున్న వెహికల్ ఆర్ సి, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, వెంట పెట్టుకోవాలని, టు వీలర్ అయితే హెల్మెట్ పెట్టుకోవాలని, ఫోర్ వీలర్ అయితే సీట్ బెల్ట్, తప్పక ధరించాలని వాహనదారులకు సూచించారు. పెద్ద మందడి హైవే లిమిట్స్ కనిమెట్ట శివారు నుండి బుద్రవాగు, వెలటూర్ శివారు (ప్రగతి సర్కిల్ హైవే) తక్కువ ఉంది కాబట్టి, పెద మందడి పరిధిలో ఉన్న గ్రామాలకు వెళ్లే వాహనదారులు రాను పోను సమయంలో, తమ వాహనాలు డ్రైవ్ చేస్తున్నప్పుడు రోడ్డు నిబంధనలు పాటిస్తూ, ఎడమవైపు నుండి జాగ్రత్తగా వెళ్లాలని, మనకు ఎదురుగా వచ్చే వాహనాలతో, కొన్నిసార్లు ప్రమాదాలు జరగవచ్చని జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని సూచించారు

# తాళ్లపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్





**మనప్రజాప్రతినిధి// అక్బర్పేట:** సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మిఠాయిలు పంచుకొని పండగ వాతావరణం లో జరుపుకున్న ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు. పేద ప్రజల సంక్షేమం కోసం రేవంత్ అన్న సర్కార్ పనిచేస్తుంది అని తెలిపిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. ప్రజా ప్రతినిధి అక్బర్ పేట భూంపల్లి మండల్ రిపోర్టర్ జి మల్లేశం దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్. ఈ సందర్భంగా పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ తాళ్లపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మిఠాయిలు పంచుకొని ఒక పండుగ వాతావరణంలో ప్రజల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. దేశంలో పేదలకు సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. రేషన్ షాప్ డీలర్లు వినియోగదారులకు ఎక్కువ సమయం కేటాయించి వారికి సహకరించాలని కోరారు. గతంలో కేసీఆర్ సర్కార్ సన్న వడ్లను పండించమని రైతులకు చెప్పి రైతులను ఆగం చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తామని చెప్పి రైతుల చేత ఎప్పుడూ లేనంతగా సన్నారకం వడ్లను పండింప చేసి బోనస్ ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. మన ప్రాంతంలో పండించిన సన్న వడ్లను మన ప్రాంతంలోని పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సరఫరా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ పేద ప్రజల సంక్షేమం కొరకు అహర్నిశలు పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాతూరి శ్రీనివాస్ గౌడ్, కూడా వెల్లి డైరెక్టర్ వేల్పుల యాదగిరి ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలుపుల బాలమల్లు, పొట్టేల బాబు, పాతూరి బాలా గౌడ్, పాతూరి దుబ్బాగౌడ్, పాతూరి మహేష్ గౌడ్, వెలుపుల నరసింహులు, వేల్పుల దుర్గయ్య, గోపరి రాజయ్య, రేషన్ డీలర్ చింతల ధనమ్మ రాజగోపాల్, ప్రజలు పాల్గొన్నారు.

# ఈనెల 13న జరుగు టి యు సి ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పోస్ట్ ఆవిష్కరణ






**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 02:** టి యు సి ఐ ఈ నెల 13న వైరా పట్టణం కామిశెట్టి కల్యాణ మండపం లో (కామ్రేడ్ ఆడెపు రామారావు నగర్) జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీ యు సి ఐ) ఖమ్మం జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని మంగళవారం సత్తుపల్లిలో జేవియర్ ఓసీ, సమంతక్యాంపుగ్రూప్ మీటింగ్ , మున్సిపల్ వర్కర్స్ తో గ్రూప్ మీటింగ్ నిర్వహించి మహాసభ పోస్టల్ ఆవిష్కరణ చేయడం జరిగిందిఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టియుసిఐ సత్తుపల్లిఏరియా కమిటీ కార్యదర్శి అమర్లపూడి శరత్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఎన్నికైన 400 మంది కార్మిక ప్రతినిధులు జిల్లాలో 7 ఏరియా కమిటీలు, 1సింగరేణి బొగ్గుబావి బ్రాంచి కమిటీ నుండి మహాసభలకు హాజరవుతున్నారని, ఉదయం 10 గంటలకు కార్మిక మహా ప్రదర్శన పట్టణంలో నిర్వహిస్తున్నామని, అనంత రం మహాసభ ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత మహాసభల నుంచి కార్మికుల యొక్క సమస్యలపై చర్చించి ఈ యొక్క మహాసభలలో భవిష్యత్ కార్యాచరణ తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. దేశంలో రాష్ట్రంలో సంఘటిత సంఘటనంగా కార్మిక వరకు ఎదుర్కొన్న సమస్యలను సవాళ్లను టియుసిఐ ఎప్పటికి అధ్యయనం చేస్తే పోరాడుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు కార్మిక చట్టాల సవరణ ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటు కారణకు వ్యతిరేకంగా క్రమంలో కార్మికుల పక్షపాతక నిరంతరం పనిచేస్తుందని కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం విద్యుత్ అంగన్వాడీ హమాలి మున్సిపల్ మధ్యాహ్న భోజనం ఆశ వర్కర్లు కేజీబీవీ భవన నిర్మాణం మిషన్ భగీరథ మోటర్ సింగరేణి గ్రామపంచాయతీ తదితర రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బాధ్యతగా వారి హక్కుల కోసం పోరాడుతుందని వారు ఈ క్రమంలోనే భవిష్యత్ కార్యాచరణ చర్చించడం కొరకు ఈనెల 13వ తేదీన వైరా పట్నంలో జిల్లా ప్రథమ మహాసభ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి కార్మికుల్లో కొంత పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. . ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కర్స్ పూచ్చి రవి పుల్లారావు ,ప్రతాప్ ,పోతురాజు, సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ కట్ల ప్రసాదు ,గేగా సురేష్, కనకయ్య, మల్లికార్జున రావు,తదితరులు పాల్గొన్నారు

# పేదల ఆత్మగౌరాన్ని కాపాడేందుకే సన్న బియ్యం పథకం

### పంపిణీ చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి జిల్లా 2మన ప్రజా ప్రతినిధి:**పెద్దమందడి మండల కేంద్రంలో, 1, 2, 3, వ నెంబర్ రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదవాడి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకే ప్రభుత్వం సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ఇంటికి మంచి అన్నం పెట్టాలనే ఆలోచనతో రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఆధ్వరంలో సన్నబియ్యం పథకం వచ్చిందన్నారు. సన్న బియ్యం పథకంలో రాష్ట్రంలో నిరుపేదల కడుపు నింపిన వ్యక్తి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. పెద్దమందడి మండల కేంద్రంలో , షాప్ నెంబర్ 1, 2, 3, నెంబర్ ప్రభుత్వ చౌక దుకాణంలో బుధవారం రోజు ఆహార భద్రత కార్డు కలిగిన కుటుంబాలకు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, సన్న బియ్యం పంపిణీ చేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో అధికారంలోకి వచ్చినాక పేదల బతుకులు మారుతుంటే ప్రతిపక్షాలు చూసి తట్టుకోలేక పోతున్నాయని విమర్శించారు. పేదల అభివృద్ధికి హస్తం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గతంలో ఆహార భద్రత పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే విధంగా పాలన కొనసాగుతుందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, మండల కేంద్రంలో చౌక ధరల దుకాణంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం



అధికారంలోకి రాగానే, ఇచ్చిన 6 గ్యారంటీలను నెరవేరుస్తూనే ప్రభుత్వ ఉద్యోగా నియామకాలు చేపట్టమని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నిరుపేద కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి, ఆర్డిఓ సుబ్రమణ్యం, తాసిల్దార్ ఎన్.సరస్వతి,ఎంపీడీవో వివిఎస్. సద్గుణ, ఆర్ ఐ. గణేష్, పెద్దమందడి మాజీ (ప్రస్తుత) సర్పంచ్ కె.వెంకటస్వామి, తూడి ప్రభాకర్ రెడ్డి, కుప్పిరెడ్డి వెంకట్రామిరెడ్డి, ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయి చరణ్ రెడ్డి, మూడవత్ రవి నాయక్, వెలటూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ



అధ్యక్షులు ఆర్.జగదీశ్వర్ రెడ్డి, సి.వెంకటయ్య,పెద్దమందడి గ్రామ మాజీ (ప్రస్తుత) సర్పంచ్ కె. వెంకటస్వామి, వెలటూర్ గ్రామ మాజీ (ప్రస్తుత)సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి, డిఎస్. మహేష్, మాజీ జడ్పీటీసీ కొమ్ము వెంకట్ స్వామి, రమేష్ గౌడ్, ఐ.సత్యరెడ్డి, అల్వాల మాజీ ఉపసర్పంచ్ సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టైలర్ రవి, రాధాకృష్ణ. సింగల్ విండోస్ డైరెక్టర్ నరేష్. ప్రవీణ్ రెడ్డి. జయ రాములు పుల్లన్న యాదవ్,సూరం ప్రభాకర్,దొడగుంటపల్లిసుదర్శన్, డి.వివేకానంద సాగర్, వడ్డె శేఖర్, డీలర్ శ్రీను, పెద్దమందడి రేషన్ షాప్ డీలర్స్ మహేష్,నాగరాజు,లక్ష్మీ దేవమ్మ,డీలర్ అర్జున్, నాగరాజు, ప్రభుత్వ అధికారులు వనపర్తి ఆర్డిఓ.తాసిల్దార్ సరస్వతి. ఎంపీడీవో సద్గుణ. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాలుగోన్నారు.
సమావేశంలో మాట్లాడుతున్న వనపర్తి ఎమ్మెల్యే మేగారెడ్డి. రేషన్ సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

# హెచ్ సి యు భూముల వేలం ఆపాలి....

### కార్పొరేట్ల మాయలో కాంగ్రెస్ సర్కార్ ... సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో...

**మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ:**చేర్యాలపట్టణ కేంద్రంలో స్థానిక పాత బస్టాండ్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్పొరేటు పెట్టుబడిదారుల మాయలో పడి కాంగ్రెస్ సర్కారు విద్యార్థులపై, ప్రజాస్వామ్య వాదులపై నిర్బంధాన్ని ప్రయోగించి అరెస్టులు చేయడం కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య అని ఈ విధానాన్ని వెంటనే మానుకొని హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికి వెళ్లకుండా ఉండాలని ఈ భూముల వేలాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు



కొంగరి వెంకట మావో హెచ్చరించారు.ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని యూనివర్సిటీకే వదిలివేయాలని ఈ భూముల వేలాన్ని ఉపసంహరించుకోవాలని కార్పొరేటు శక్తులతో కుమ్మక్కై దొడ్డి దారిన సొంత లాభాలు పొందే విధంగా వ్యవహరించే విధానం మార్చుకోవాలని ఈ భూముల జోలికొస్తే విద్యార్థులు,ప్రజాస్వామ్య వాదులు వామపక్షాలు ,ప్రతిపక్ష పార్టీలు చూస్తూ ఊరుకోరని వీరి పట్ల నిర్బంధాన్ని ప్రయోగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని చూస్తూ అధికార అహంకారంతో పోతే పతనం తప్పదని ఇకనైనా ఈ ప్రయత్నాన్ని మానుకోవాలని ఈ భూముల జోలికి వెళ్ళవద్దని నిరసన తెలియజేస్తూ విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు,పోలోజు శ్రీ హరి,ముస్త్యాల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడిని కలిసిన వరంగల్ ఎంపి

### వరంగల్ మామునూర్ ఎయిర్ పోర్ట్ డెవలప్ మెంట్ కు ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలు

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**ఢిల్లీ లో కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల వరంగల్ మామునూర్ ఎయిర్ పోర్ట్ డెవలప్‌మెంట్‌కు ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ డెవలప్‌మెంట్ మరియు ఎయిర్‌క్రాఫ్ట్ కార్య కలాపాలను వేగవంతం చేయాలని



ఈ సందర్భంగా ఎంపీ కోరారు. మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణం కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని వెల్లడించారు. ఎయిర్ పోర్టు భూ..సేకరణకు తెలంగాణ సర్కార్ 205 కోట్లు విడుదల చేసిందని పేర్కొన్నారు. మామునూరు ఎయిర్పోర్ట్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలను మరియు పెద్ద విమానాల కార్యా చరణను త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని వరంగల్ ఎంపీ అభ్యర్థించారు. ఈ సందర్భంగా, రామ్మోహన్ నాయుడు వరంగల్ విమానాశ్రయ ఏర్పాటుకు అను కూలంగా ఉన్నట్లు, రోడ్డు కనెక్టివిటీ, మౌలిక వసతుల కల్పన, భూ సేకరణ అనంతరం విమాన రాకపోకలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.


# 30 రోజుల్లో నీట్ ఇలా ప్లాన్ చేయండి

నీట్ పరీక్షకు దాదాపుగా ముప్పై రోజుల వ్యవధి ఉంది. ఈ సమయంలో విద్యార్థులకు ప్రణాళికాబద్ధమైన వ్యూహం అవసరం. మొత్తం 180 ప్రశ్నలతో నీట్ యూజీ ఉంటుంది. ఇందులో ఫిజిక్స్ 45, కెమిస్ట్రీ 45, బయాలజీ 90 ఉంటాయనే. 30 రోజుల్లో నీట్ ఇలా ప్లాన్ చేయండి నీట్ పరీక్షకు దాదాపుగా ముప్పై రోజుల వ్యవధి ఉంది. ఈ సమయంలో విద్యార్థులకు ప్రణాళికాబద్ధమైన వ్యూహం అవసరం. మొత్తం 180 ప్రశ్నలతో నీట్ యూజీ ఉంటుంది. ఇందులో ఫిజిక్స్ 45, కెమిస్ట్రీ 45, బయాలజీ 90 ఉంటాయనే విషయం తెలిసిందే. ఇందులో సరైన సమాధానానికి 4 నాలుగు మార్కులు లభిస్తాయి. తప్పుగా రాసిన సమాధానానికి ఒక మార్కు మైనస్ చేస్తారు. పరీక్షకు సంబంధించి ఇలా మీదైన సొంత వ్యూహం రూపొందించుకోండి. 30 రోజులకు సంబంధించిన షెడ్యూల్‌ను మొదట ప్రిపేర్ చేసుకోండి. మూడు గంటలు ఫిజిక్స్, మూడు గంటలు కెమిస్ట్రీ, మూడు గంటలు బయాలజీకి కేటాయించండి.గత పరీక్షల ఆధారంగా అధ్యాయాల వెయిటేజీని విశ్లేషించండి. 2021 నుంచి 2024 వరకు పేపర్ల ట్రెండ్‌ను గమనించండి.ఫిజిక్స్, కెమిస్ట్రీ సహా అన్ని సబ్జెక్టుల కాన్సెప్టులను ఎన్సీఆర్టీ పుస్తకాల ఆధారంగా నేర్చుకోండి. ప్రతీ చాప్టర్‌కు షార్ట్ నోట్స్ ప్రిపేర్ చేసుకోండి.ప్రతీ సబ్జెక్టులోనూ ఎక్కువ వెయిటేజీ ఉన్న చాప్టర్లపై దృష్టి పెట్టండి. అలాగే ప్రతీ విద్యార్థి కొన్ని చాప్టర్లను సులభం అని భావిస్తారు. వాటిపై కూడా తప్పనిసరి దృష్టి సారించాలి. రోజూ ఫిజిక్స్ ఫార్ములాలు రివిజన్ చేయండి. దీనితోపాటు 2021 నుంచి 2024 సంవత్సరాల ప్రశ్నపత్రాలను సాధన చేయండి. రోజుకు ఒక గంట అయినా ఈ పనిచేయాలి.ఫిజిక్స్ ప్రాబ్లమ్ సాధించే సమయంలో టైమ్ మేనేజ్‌మెంట్ పాటించండి. ఒక ప్రశ్నను ఒక నిమిషంలో పూర్తి చేసేలా ఉండాలి.ఫిజిక్స్‌లో రోజుకు కనీసం 30–40 ప్రశ్నలు పూర్తి చేసేలా చూసుకోండి. రోజులో మొదట ఫిజిక్స్ సబ్జెక్టు చదవడానికి ప్రాధాన్యం ఇవ్వండి. ఫ్రెష్ మైండ్‌తో ఎక్కువగా అర్థం అవుతుంది.కెమిస్ట్రీ విషయానికి వస్తే ఆర్గానిక్ కెమిస్ట్రీపై పట్టు సాధించండి. మెకానిజమ్స్ ప్రాక్టీస్ చేయండి. ఫ్లోచార్ట్స్ గుర్తుంచుకోండి.కెమిస్ట్రీ ఫార్ములా రివిజన్‌తోపాటు 2019 నుంచి 2024 వరకు ప్రశ్నపత్రాలపై పట్టుసాధించాలి.ఫిజికల్ కెమిస్ట్రీలలో బలమైన అంశాలపై దృష్టిసారించండి. ఉదాహరణకు ఇన్‌ఆర్గానిక్ కెమిస్ట్రీలో బలహీనంగా ఉంటే పీ–బ్లాక్ ఎలిమెంట్స్, కో ఆర్డినేట్ కాంపౌండ్స్‌పై ఎక్కువ సమయం కేటాయించండి.బయాలజీ విషయానికి వస్తే ఎన్సీఆర్టీ పుస్తకాలు చదవండి. జన్యుశాస్త్రం, మానవ శరీర నిర్మాణ శాస్త్రం, బయోటెక్నాలజీ, పర్యావరణ శాస్త్రం మొదలైన వాటికి ఎక్కువ వెయిటేజీ ఉంటుంది.



మెటీరియల్ చదివే సమయంలో రాసుకున్న షార్ట్‌నోట్స్ రివిజన్ సమయంలో బాగా ఉపయోగపడుతుంది. తరుచూ ఎంట్రెన్స్‌లో వచ్చే చాప్టర్లు ఎక్కువగా రివిజన్ చేయడాలి.ముఖ్యమైన డయాగ్రామ్ చదవండి. ప్రతీ డయాగ్రామ్ లేబుల్స్ క్షుణ్ణంగా పరిశీలించండి.బయాలజీ స్కోరింగ్ సబ్జెక్టు. అందుకే డిటైల్డ్‌గా చదవడానికి ప్రయత్నించండి.వీలయినన్ని మాక్ టెస్ట్‌లు రాయండి. దీంతో ఏయే చాప్టర్లపై పట్టు ఉందో అర్థం అవుతుంది. అలాగే టైమ్ మేనేజ్‌మెంట్ టెక్నిక్ తెలుస్తుంది.నా ప్రిపరేషన్ సరిగా లేదేమో లేదా సరిపోలేదేమో అనే భావనకు లోనుకావద్దు. ఆత్మవిశ్వాంతో ఉండండి.

# వంకాయలను తేలిగ్గా తీసుకుంటే ఎన్నో లాభాలను కోల్పోతారు..!



వంకాయలను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఇందులో అనేక రకాలు ఉంటాయి. పర్పుల్, తెలుపు,గ్రీన్ కలర్‌లలో వంకాయలు మనకు అందుబాటులో ఉన్నాయి. వంకాయలతో ఏ కూర చేసినా సరే ఎంతో రుచిగా ఉంటుంది.వంకాయలను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఇందులో అనేక రకాలు ఉంటాయి. పర్పుల్, తెలుపు,గ్రీన్ కలర్‌లలో వంకాయలు మనకు అందుబాటులో ఉన్నాయి. వంకాయలతో ఏ కూర చేసినా సరే ఎంతో రుచిగా ఉంటుంది. వంకాయలతో పచ్చడి, టమాటా కూర, వేపుడు ఎక్కువగా చేస్తుంటారు. వంకాయల్లో మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల వంకాయలను తినడం వల్ల సుమారుగా 17.8 గ్రాముల పిండి పదార్థాలు లభిస్తాయి. ప్రోటీన్లు 8 గ్రాములు, శాచురేటెడ్ కొవ్వులు 5.2 గ్రాములు, ఫైబర్ 4.9 గ్రాములు, కొవ్వు 27.5 గ్రాములు, కొలెస్ట్రాల్ 16 మిల్లీగ్రాములు, చక్కెరలు 11.4 గ్రాములు, ఐరన్ 6 మిల్లీగ్రాములు లభిస్తాయి.వంకాయలను తింటే విటమిన్ ఎ అధికంగా లభిస్తుంది. అలాగే క్యాల్షియం, సోడియం, పొటాషియం కూడా అధిక మొత్తంలో పొందవచ్చు. ప్లీహం వాపులకు గురైన వారు వంకాయలను తింటే ఎంతో ఫలితం ఉంటుంది. పచ్చి వంకాయ పేస్టుకి చక్కెర కలిపి ఉదయం తినాలి. దీంతో కొలెస్ట్రాల్‌ను తగ్గించుకోవచ్చు. వంకాయ, టమాటా కలిపి తింటే అజీర్తి తగ్గుతుంది. ఆకలి పెరుగుతుంది. వంకాయను తినడం వల్ల గ్యాస్, అసిడిటీ, కఫం వంటి సమస్యలు తగ్గుతాయి. వంకాయను ఉడకబెట్టి తేనెతో కలిపి ఉదయం, సాయంత్రం కాస్త తింటే నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమితో బాధపడేవారికి ఇది మంచి ఔషధంగా పనిచేస్తుంది.సూప్ కూడా తాగవచ్చు..వంకాయ సూప్‌ను కూడా తయారు చేసి తీసుకోవచ్చు. ఇందులో ఇంగువ, వెల్లుల్లి వేస్తే ఎంతో రుచిగా ఉంటుంది. ఈ సూప్‌ను తాగితే కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి






**మన ప్రజా ప్రతినిధి//మద్దూర్ ఏప్రిల్ 02 :** మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం నాడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కోడంగల్ తాలూకా బీసీ సంఘం అధ్యక్షుడు మన్నె బస్వరాజ్ యాదవ్, పూలే అంబేద్కర్ సంఘం నాయకుడు దుబాయ్ కృష్ణ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే కంటే ముందే బహుజన రాజ్యం కోసం తపించిన గొప్ప నాయకుడు అని కొనియాడారు.మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి సంపన్నుల దగ్గర ఉన్న సంపదను పేద ప్రజలకు పంచిన మహనీయుడని ఉన్నారు. సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 21 కోటలు నిర్మించి సంబండ జాతులను ఏకం చేసి గోల్కొండ కోట మీద బహుజన జండాని ఎగరవేసిన పోరాట యోధుడని అన్నారు. బహుజనుల కొరకు బ్రతికున్నంత కాలం అలుపెరుగని పోరాటం చేసి చరిత్రలో నిలిచిపోయిన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు వారు త్యాగాలను వారి చరిత్రను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి యొక్క విగ్రహాలను ప్రభుత్వమే ప్రతి మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని జిల్లాకు ఒక విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేసి వాటిలో బహుజనులను భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ నర్సిములు ముదిరాజ్, సురేందర్, రవి ముదిరాజ్, సంజు గౌడ్, సురేష్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, హనుమంతు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# అన్నాన్ని పదే పదే వేడి చేసి తింటున్నారా..? అయితే జాగ్రత్త..!



ప్రస్తుత తరుణంలో చాలా మంది ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోయాయి. అందరూ జంక్ ఫుడ్ తినేందుకు అలవాటు పడ్డారు. ఇండ్లలో వంట చేసుకుని తినే సమయమే చాలా మందికి లభించడం లేదు. ఇక కొందరు ఇంట్లో కేవలం అన్నం మాత్రమే వండుకుని బయట కూరలను కొని తెచ్చి తింటున్నారు. అందుకనే కర్రీ పాయింట్లు కూడా బోలెడన్ని వెలుస్తున్నాయి. ఇక చాలా మంది ఆహారాన్ని ఒకసారి వండిన తరువాత దాన్ని మళ్లీ మళ్లీ వేడి చేసి తింటుంటారు.తాజాగా వండిన ఆహారాన్ని చాలా మంది తినరు. ఉదయం చేసింది మిగిలిపోయిందని మధ్యాహ్నం తింటారు. మధ్యాహ్నం వండింది మిగులుతుందని రాత్రి తింటారు. మళ్లీ రాత్రి వండింది ఉదయం తింటారు. ఇలా ఈ చక్రం కొనసాగుతూనే ఉంటుంది. ఈ క్రమంలో కొందరు ఎప్పటికప్పుడు వండిన ఆహారాన్ని అసలు తినరు. అయితే ఇది మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.ప్రస్తుతం చాలా మంది జీవన విధానం మారిపోయింది. తాజాగా వండుకుని తినే సమయం లభించడం లేదు. దీంతో ఒకసారి వండిన ఆహారాలనే మరోమారు వేడి చేసి తింటున్నారు. అలాగే వేపుళ్లకు వాడిన నూనెను ఇతర పదార్థాల తయారీకి కూడా ఉపయోగిస్తున్నారు. కూరలు, మాంసాహారం వంటివి మిగిలిపోతే ఫ్రిజ్‌లో పెట్టి వాటిని మరుసటి రోజు వేడి చేసుకుని తింటున్నారు. ఇలా చాలా మంది జీవనశైలి మారిపోయింది. ఇవన్నీ ఆరోగ్యానికి ఎంతో కీడు చేస్తాయి. ముఖ్యంగా గుండెకు చాలా ప్రమాదమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పండుగలు లేదా ఇంట్లో ఇతర సమయాల్లో కొన్ని సార్లు పిండి వంటలు చేస్తుంటారు. ఇందుకు గాను పెద్ద కడాయిని కూడా పెడతారు. దాని నిండా నూనెను పోసి దాంతో రకరకాల పిండి వంటలను తయారు చేస్తారు.ఆయిల్‌ను పదే పదే వేడి చేయకూడదు.అయితే అలా మిగిలిపోయిన నూనెను వేడి చేస్తే అందులో విష పదార్థాలు తయారవుతాయి. ఈ నూనెతో తయారు చేసే పదార్థాలను తింటే గుండె జబ్బులు వస్తాయి. నాడీ మండల వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుంది. ముఖ్యంగా చాలా వరకు రహదారుల పక్కన బండ్లపై లేదా రెస్టారెంట్లు, హోటల్స్‌లో అమ్మే ఆహారం పట్ల జాగ్రత్తగా ఉండాలి. స్వీట్లు, బజ్జీలు వంటి పదార్థాలను తినేటప్పుడు జాగ్రత్త వహించాలి. పదే పదే వేడి చేసిన నూనెను ఉపయోగించి చాలా మంది వీటిని తయారు చేస్తారు. అలాంటి పదార్థాలను తింటే స్వయంగా రోగాలను కొని తెచ్చుకున్నట్లు అవుతుంది. ఇంట్లో వాడే సోయా, వెజిటబుల్ ఆయిల్స్‌ను పదే పదే వేడి చేసి ఉపయోగించకూడదు. అలాగే నెయ్యి, డాల్డా, కొబ్బరినూనె, పల్లి నూనె వంటి నూనెలను రెండోసారి వేడి చేసినా వాటి స్వభావంలో పెద్దగా మార్పు రాదు. కనుక వీటిని రెండోసారి వేడి చేసి వాడవచ్చు. ఆ తరువాత వాడకూడదు.అన్నాన్ని ఇలా వేడి చేసి తినాలి..ఏవైనా వంటకాలను చేసేటప్పుడు సాధారణంగా చిన్న కడాయిని ఉపయోగించాలి. దీంతో నూనె తక్కువగా పడుతుంది. నూనె వృథా కాకుండా అరికట్టవచ్చు.

# బేకింగ్ సోడాతో ఇంటి చిట్కాలు.. ఆరోగ్యానికే కాదు, ఈ అవసరాలకూ పనిచేస్తుంది..



బేకింగ్ సోడా..వంట చేసే అందరికీ దీని గురించి తెలుసు. కొందరు బేకింగ్ పౌడర్‌ను బేకింగ్ సోడా అనుకుంటారు. కానీ బేకింగ్ పౌడర్ వేరే. బేకింగ్ సోడా వేరే. బేకింగ్ పౌడర్‌ను ఎక్కువగా కేకులు, బిస్కెట్లు, సలాడ్స్ తయారీలో ఉపయోగిస్తారు. ఇక ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే బేకింగ్ సోడాతో పలు అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చు. పలు ఇంటి చిట్కాల్లోనూ బేకింగ్ సోడాను ఉపయోగించవచ్చు. బేకింగ్ సోడానే సోడియం బైకార్బొనేట్ అని కూడా అంటారు. దీన్నే తినే సోడా అని కూడా పిలుస్తారు. బేకింగ్ సోడా క్షార గుణాన్ని కలిగి ఉంటుంది. కనుక పొట్టలో ఆమ్లత్వం అధికమైనప్పుడు బేకింగ్ సోడా కలిపిన నీళ్లను తాగితే ఉపశమనం లభిస్తుంది.పొట్టలో పలు సందర్భాల్లో ఆమ్లాలు అధికంగా ఉత్పత్తి అయి గ్యాస్, అసిడిటీ వస్తాయి. ఈ సమస్యలు వచ్చినప్పుడు ఒక గ్లాస్ నీటిలో ఒక టీస్పూన్ బేకింగ్ సోడాను కలిపి తాగితే పొట్టలో ఉండే ఆమ్లాలు తటస్థీకరించబడతాయి. దీంతో అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. మాంసాహారం తిన్నప్పుడు కొందరికి సరిగ్గా ఆహారం జీర్ణం కాదు. దీంతో అజీర్తి ఏర్పడి కడుపు ఉబ్బరంగా ఉంటుంది. అలాంటప్పుడు కూడా బేకింగ్ సోడాను నీటిలో కలిపి తాగితే ఉపశమనం లభిస్తుంది. ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడంలో బేకింగ్ సోడా ఎంతగానో పనిచేస్తుంది. ఇది మాంసాన్ని జీర్ణం చేయడంలో దోహదం చేస్తుంది. బేకింగ్ సోడాను వంటల్లో ఉపయోగిస్తారు. మటన్ వంటి ఆహారాలు త్వరగా ఉడకాలంటే అందులో కాస్త బేకింగ్ సోడాను వేయాలి.బేకింగ్ సోడాతో ఫర్నిచర్ మీద ఉండే మరకలను తొలగించవ చ్చు. పెన్సిల్ లేదా క్రేయాన్ గీతలు, ఇంకు మరకలు ఉంటే బేకింగ్ సోడా పోగొడుతుంది. తడిపిన స్పాంజ్ మీద కాస్త బేకింగ్ సోడా చల్లి దాంతో మరకల మీద రుద్దాలి. దీంతో మరకలు పోతాయి. ఒక లీటర్ నీళ్ళలో కొస్త బేకింగ్ సోడా వేసి ఆ నీటితో ఫ్లాస్క్ ను శుభ్రం చేయాలి. దీంతో ఫ్లాస్క్‌లో వచ్చే దుర్వాసన మాయం అవుతుంది.కూరగాయలు లేక పండ్ల మీద ఉన్న పురుగుల మందుల అవశేషాలు పోయి శుభ్రపడాలంటే కొంచెం బేకింగ్ సోడా వేసిన నీళ్ళతో కడిగితే చాలు.